రాబర్ట్ ఫ్రాస్ట్, స్టాన్లీ కూనిట్జ్‌ల కవితానువాదం

— డా. వి. ఆర్. ఎల్. నారాయణమూర్తి
(జగద్గురు శ్రీ రామ లక్ష్మీ నారాయణమూర్తి)

జీవిత విశేషాలు. తెలుగు విజ్ఞాన సర్వస్వం,
దర్శనములు, మతముల సంపుటిలో
సహాయ సంపాదకుడు; ఆంధ్ర విశ్వవిద్యాలయంలో,
మాంటెరే పెనిన్సులా కాలేజీలో తత్త్వశాస్త్ర
ఆచార్యుడు; ప్రస్తుతం విశ్రాంత జీవనం.

—

మొదటి ఆరు కవితలూ రాబర్ట్ ఫ్రాస్ట్ రచించినవి,
చివరి కవిత స్టాన్లీ కూనిట్జ్ రాసింది.

## శిల్పాలకు

పాలరాతివి తొలుస్తూ, కాలంలో పోలికే శిల్పాలారా,
విస్మృతివి నిక్షిప్తించు మునుపే నిలిచిపోయే ధీరులారా,
మీ కృషి సంపాదనా ఫలాన్ని అనుభవించండి.
శిలలు చెక్కబడతాయని, శిలా శిల్పాలు
విచ్ఛిన్నమౌతాయని మాకు తెలుసు.
చదరమైన అంగాలు రాలును అర్ధాలు
కరిగి రాలిపోతాయి, వర్షంలో అరిగిపోతాయి.
కవికూడా తన స్వప్నాన్ని విగతాంగిగానే కనలేడు
మానవుడు మాపై పోతాడు.
ఉల్లాస కవిత్వం మరణిస్తుంది; శిరభావము
సుఖిగా మరణిస్తాడు, తన హృదయానికి
అమరాన్ని కల్పించుకుంటూ.
అయినా శిలలు కేవల విశ్వపాటు నిలిచే ఉన్నాయి.
వేదనాపూరిత యంత్రణలకు పురాతన కవితలో
మధుర ప్రశాంతత స్ఫురిస్తుంది.

## 2. (P.25)

## సహజ సంగీతం

సముద్రపు ప్రాచీన నాదం, పిల్లతెమ్మెర పక్షి కిలకిలలూ –
(శిశిర ఋతువు వాటికి వెండిని బదులు బంగారాన్నిచ్చింది –
వాటి నీటికి రంగు కలపడానికి.
వాటి తీరాలకి హారలు పెట్టడానికి
గోధుమరంగు బదులు ఆకుపచ్చనిచ్చింది.)
వివిధ గాత్రాలలో అవి ఒకే భాషని పలుకుతాయి.

అందుకే నాకు నమ్మకం –
వాంఛా భయాలాంటి అభ్యంతరాల్లేకుండా
వాద్యవిద్యన్న దేశాల భాషనీ,
ఆకలిగొన్న నగరాల క్రోధాన్ని
వినగలిగే సత్తువే ఉంటే

ఆ కంఠాలు కూడా వినిపిస్తాయి
స్వచ్ఛమైన శిశువు కంఠం లాగానో,
సముద్రతీరాన ప్రేమికుల్ని కలగంటూ
ఏకాంతంగా నాట్యంచేసే
ఓ యువతి ఊపిరి లాగానో.

3. (P. 150)

## కొండపై రెల్లు

శిశిర కాలంలో తెల్లవారిమే ఆకుల్లా
తెల్లని గంధం తేస్తున్నాయి.
కరకరగలిగే నిప్పుటల ముందటి పొగకింద
వెనుక్కి చూస్తూ సూక్ష్మ జ్ఞాపకగుచ్ఛంతో వెలుగించాను.
రెండాకి వెళ్లిపోతూ పొగసుడులు;
రెల్లుకూడా రెండవైనవి;
నిప్పుకోయించరగానే, నల్లటి నాట్లుమీదిగా
నేను క్రిందికి దిగివచ్చినప్పుడు,
ఆగలేని దేవదారు వృక్షం కొమ్ముమీద
ఒక పిట్ట కూర్చుని ఉంది,
ముసుకుగా, వేడెలో వాడై,
పరిచిన చుక్కానుల పుంజాన్ని కప్పుకొని,
ఎంతో దూరం నుంచి వచ్చింది పుంజవేటకాడి,
వేడెక్కిన గాలిన్ని నిప్పుసాయంతో బయటికి తోయుచూ.

ఆకాశం నిరాడక్షిణ్యంగా ఉంది, నీలంగా,
కొండలు నిరాడక్షిణ్యంగా నల్లగా ఉన్నాయి.
~~ఈ~~ వెంటిమద్గా కరుకైన ~~ఆ~~కల ఘనతరంగం.

బాధగా నేను రెండుకున్నాను. కాని నాదనసంగా...
ఆకాశాన్ని ఏ గద్దని తోసుకొచ్చి ఆకాశం
దాక్షిణ్యంకంటే రెండవైనది.

## ఇంకా మనసు నవ్వుతూనే వుంది.

తన తిరుగుబాటుని చూసుకొని
ఇంకా మనసు నవ్వుకుంటూనే వుంది.
నాగరికతా, మానవాళిని హాస్యాస్పదం చేస్తే
ఇతర కీటకాల
ఎగిరే పక్షి వెంట రెక్కలలాగా
విపరీతాలన్నీ సమం చేసుకుంటూ
మొత్తంమీద ఆనందంగానే వుంటాయని
అంతేనేమో తెలిసి వుండికూడా.
దుఃఖం, ధనం, నాగరికతా, రోతపుట్టించే కిరాతకాలూ,
మహాయుద్ధాలూ, ప్రశాంతి విధ్వంసనా –
సామాన్య జీవితం పైనా కింద వుండే విషాదం విజృంభిస్తుంది.

ఇలాంటి రాక్షసుల సమయానికి ఆనకట్టాలంటే
మన పరిపాటిన, మారని ఉద్రేకాల్ని,
ఏకాంత ప్రదేశాల్లో కొత్తగా వెతికి, మంది క్లుప్తపరిచే
మన భావనల వైకవర్ణ పక్షుల్ని,
మారని గాంభీర్యరుల జీవితాల్ని, కొండలపైన పొలాలనీ,
మంచి కావ్య, పనిముట్లు కావ్య, ఆయుధాలు కావ్య,
అక్కడి సౌందర్యాలు అతిసుందరం –
అదే గుర్తుంచుకోవాలి.
సమదృష్టికని పక్షే ఇక్కడి నుంచి ఉభయపక్షంగా చూస్తారు.
శాశ్వతమైన ప్రతి సమాజగానపు నిర్మానుష్యత నుంచి
సమాజపు బృందగానం వరకూ
సునిశిత కవి ~~ఈ~~శ్వర వైభవాన్ని గురించి వింటూ

---

5

(P. 151)

## తిరిగి రాక

ప్రతి క్షుద్రం కొంత, ప్రతి లౌకికం కొంత.
ధరిత్రిని వనం ముంచెంచే సమయం వచ్చింది.
ఆకాశాన్నంటు ఆకుల్ని రాల్చించే సమయం వచ్చింది.
సంపన్న జీవనాన్ని దాని మూలానికి తిరిగి చేరుకోనీ.
మనోహరమైన సుర నదుల తీరాలకి వెళ్తాను.
గాలిలో నా చేతుల్ని భుజాలదాకా ముంచుతాను.
నది ఒంటరైన సముద్రపు గాలిలో
ఆ ఒడ్డు ఆకుల కంటిపోలికే
నా రెక్కల్ని మూసుకుంటాను.
స్వేచ్ఛాపూరితమైన దేహన్ని
బిగువైన వక్కుంటా, ఎగిరే శక్తి లేకుండా చేసి?
గాచే కళ్ళని గుడ్డివాన్ని కి ఒక సమాధి లాగా,
పుట్టెరిగి ఆకాశాన్ని వల్లెవేసే
నేరుతేని మేఘ గడచిపోతే ఆ జీవనం మరణం.
నిష్క్రమిస్తాను; నిష్క్రమిస్తే,
దేహంకు నిష్క్రమణ ఆరంభం; జీవితం అనంతం.
అనంతమైన జీవితానికి ప్రాణానికి!
నిత్యమైన పాలపుంత తరంగం.

—

# కొంగ, దీగ

అన్ని సంస్కృత విహార భాగాల
తేను కళ్ళని తెరిచే మాయకునే
ప్రతీకం ఇదిగో.
సముద్రపు గాలివల్ల విలక్షణమూ చెరగని
కొండభూమిపై పొడుగ్గా నిల్చున్న
~~తెల్ల~~ బూడిదరంగు కొంగ
భూకంపాన్నుంచి తట్టుకొని
యుగయుగాలుగా తుఫానుల దెబ్బల పెట్టిన
దాని శిఖరంపై ఒక దీగ కూర్చుని ఉంది.
నేను అనుకుంటాను: ఇదే నా ప్రతీక,
శిలగా కాదు, తేనెపట్టుగా కాదు.
దీన్ని భవిష్యత్కాలానికి వేలాడవెయ్యి.
కాని ఇదే; సజీవ శక్తి, అంధకార శాంతి;
అంతము నిక్షిప్తతలో ఇంటుపడ్డ
భయానక చైతన్యం
ప్రశాంత మరణంతోటి జీవనం;
సుధల శిలా రహస్యంతో పరిణామమై
వైఫల్యం నిరుత్సాహ పరచతేని
విజయం గర్వపరచతేని
సాత్వికమైన
~~ఒ~~ దీగ కన్నూ, చేతనా.

---

# పొరలు

- స్వప్న కూనిశెట్టి

ఎన్నో బతుకులు బతికాను,
వాటిల్లో కొన్ని నావే.
కాని నేను మాత్రం అప్పటివాణ్ణో కాను,
జీవనమూలం ఒకటే ఏదో మిగిలే వుంది -
కొన్నింటి దూరం కాకుండా వుండడానికి
పాకులాడాను.
ప్రయాణాన్ని సాగించడానికి
బలాన్ని సమకూర్చుకునేముందు
వెనక్కి తిరిగి చూడాల్సివచ్చినప్పుడు
నేను తిరిగి చూస్తే
దిక్చక్రం వైపు కరిగిపోయే మైలురాళ్ళని,
పాతిపెట్టిన మకాముల్లో
బరువైన శకలాలతో
కుప్పకూలిన లతలు చుట్టుతూవుంటే
నెమ్మదిగా మండుతూ, జారుతూండే మంటల్ని,
గమనించాను.
అవును, సత్రమైన నా మమతలతో
ఒక కుటుంబాన్ని కట్టుకున్నాను.
కాని ఆ కుటుంబమంతా విచ్ఛిన్నమయిపోయింది
ఆ కోలుకాటుకి నా హృదయం
ఎలా సమాధాన పడుతుంది?
దారిలో మరణించిన
నా స్నేహితుల పెనుధూళి
తేలే గాలిలో
నా ముఖాన్ని బాధగా కరుస్తోంది.

అయినా నేను తిరుగుతూంటాను
కొంత కొంత ఉత్సాహంతో
వెళ్ళాల్సిన చోటుకి వెళ్ళడానికి
పదిలపరచుకున్న సంకల్పంతో
తిరుగుతాను.
రోడ్డుమీది ప్రతిరాయీ నాకు ఎంతో విలువైంది.
ఈ కాలరాత్రి
చంద్రుడు మసక పడ్డప్పుడు
ఈ శిథిలాల్లో తిరిగాను.
అప్పుడు వర్చస్సుగల ఓ కంఠం
నన్ను ఆదేశించింది:
" కష్ట పరువుల్లో పనిచేస్కో,
పోరులో జీవించు."
ఈ ఆదేశాన్ని విడదీసి చెప్పగలిగే
సామర్థ్యం నాకు లేకపోయినా
నా పరిణామాల పుస్తకంలో
తరువాతి అధ్యాయం
నిశ్చయంగా రాసిపెట్టి వుంది.
మార్పులతో నాకు ఇంకా పని తీరలేదు.

తెలుగు అనువాదం:
- వై. యస్. ఆర్. ఎల్. నారాయణశాస్త్రి.